# గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారం



అయిజలో వ్యాపారస్తులతో మాట్లాడుతున్న వావిలాల రంగారెడ్డి

- అభివృద్ధి, మ్యానిఫెస్టోను వివరిస్తూ.. అభ్యర్థి తరఫున ప్రచారం
- వ్యాపారులను కలుస్తున్న గులాబీదళం

అయిజ, నవంబర్ 21 : తొమ్మిదన్నర ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు గడపగడపకూ అందుతున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వావిలాల రంగారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో వ్యాపారస్తులు, నాయకులను కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడిని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని రంగారెడ్డి కోరారు. అలంపూర్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ చలువతో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అహర్నిషలు కృషి చేస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ, మ్యానిఫెస్టోను చూపిస్తూ ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి విజయుడిను ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మండలంలోని సింధనూర్ గ్రామంలో పలువురు నాయకులను కలుసుకున్న బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు పల్లయ్య బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి ప్రదాత కేసీఆర్**

అలంపూర్, నవంబర్ 21 : తెలంగాణ అభివృద్ధి ప్రదాత, సంక్షేమ పథకాలను అద్భుతంగా అమలుచేస్తున్న సీఎం కేసీఆర్ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడిని అధిక మెజార్టీతో గెలిపించాలని మంగళవారం మున్సిపాలిటీలో కౌన్సిలర్ ఇంతియాజ్ అలీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లవద్దకు వెళ్లి ప్రభుత్వ పథకాల,బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు చూపెడుతూ కారుగుర్తుపై ఓటు వేయాలని కోరారు. మరో అవకాశం ఇస్తే నియోజకవర్గం శస్యశ్యామలమవుతుందన్నారు. పేదలకు అండగా నిలిచిన పేదింటి పెద్దన్న కేసీఆర్‌కు మరోసారి అవకాశం ఇస్తే హ్యాట్రిక్ ఘనత దక్కుతుందన్నారు.

శ్రేణులు ఉధృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రవేశపెట్టి అమలుపర్చిన రైతుబంధు, రైతుబీమా, ఉచితకరెంటు, కేసీఆర్ కిట్‌లను ప్రజలకు మరోసారి వివరిస్తూ కారుగుర్తుకు ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజశేఖర్, ఉపసర్పంచ్ మక్బూల్, సుధాకర్‌రెడ్డి, రాజారెడ్డి, విష్ణు, బాలు, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ అక్బర్‌అలీ, రాముడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సింధనూర్‌లో పలువురు నాయకులను కలిసి బీఆర్ఎస్వీ నాయకులు పల్లయ్య

**రాజోళిలో..**

రాజోళి, నవంబర్ 21 : మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారాన్ని ఉపసర్పంచ్ గోపాల్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్సీ చల్లా అభ్యర్థి విజయుడిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు,పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



ఉండవెల్లిలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



ఇంటింటి ప్రచారంలో కౌన్సిలర్ ఇంతియాజ్ అలీ, నాయకులు

ఆయనతో పాటు పట్టణ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**ఉధృతంగా ప్రచారం**

ఉండవెల్లి, నవంబర్ 21 : మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్



రాజోళిలో ప్రచారం నిర్వహిస్తున్న ఉప సర్పంచు గోపాల్....

# నేటి నుంచి కాళికాదేవీ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



నూతన కాళికాదేవి ఆలయం

అయిజ, నవంబర్ 21 : పట్టణంలోని కాకమ్మపేటలో అనాదిగా పూజలందుకుంటూ భక్తుల పాలిట కొంగుబంగారమై.. కోరిన కోర్కెలు తీర్చే కాళికాదేవీ అమ్మవారు చోళుల కాలంలో ప్రతిష్ఠించబడినట్లుగా చెబుతారు. కాలక్రమేనా ఆలయం జీర్ణావస్థకు చేరుకోవడంతో దాతల సహాయ సహకారాలతో వాస్తు, ఆగమ శాస్త్ర ప్రకారం రాతితో నిర్మించారు. ఆలయంపై అష్టాదశ శక్తి పీఠాల దేవతల విగ్రహాలతోపాటు నవదుర్గల ప్రతిమలను నెలకొల్పారు. భవిష్యత్తులో కాళికాదేవీ ఆలయం భక్తులకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలను ప్రసాదించే మహిమాన్విత శక్తిపీఠంగా విరాజిల్లేలా సంకల్పించి ఈ నెల 24న ఆలయంలో కాళికాదేవీ విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందుకోసం ఆలయంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 22 నుంచి 24 వరకు ప్రతిష్ఠాపన కార్యక్రమాలను వేద పండితుల మంత్రోచ్ఛరణలతో నిర్వహించనున్నారు. 22న గంగాపూజ, గోపూజ, గురుప్రార్థన, యాగశాల ప్రవేశం, గణపతిపూజ, పుణ్యాహవాచనం, ధ్వజారోహణం, దేవనాంది అంకురార్పణ, పంచగవ్య ప్రాశన ప్రోక్షణ, రక్షాబంధనం, అఖండ దీపారాధన తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 23న నిత్యపూజలతో పాటు నృత్య గీతా మంగళవాయిద్యాలతో అమ్మవారి శిలా విగ్రహాల గ్రామోత్సవం, యంత్రాభిషేకం, రుద్రహోమం, దుర్గాహోమం, కళాహోమం నిర్వహించనున్నారు. 24న ఉదయం 4.50 గంటలకు కాళికాదేవి ఆలయంలో కాళికాదేవి, గణపతి, శివలింగ శిలా విగ్రహ నాగదేవతలు, పంచలోహ శ్రీచక్రం, ధ్వజస్తంభ, కళశ ప్రతిష్ఠాపన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భక్తులు అశేష సంఖ్యలో పాల్గొని అమ్మకృపకు పాత్రులు కావాలని కోరింది.

## హత్య కేసులో నిందితుడికి పదేండ్ల జైలు

- తీర్పు వెల్లడించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుషా

గద్వాల అర్బన్,నవంబర్ 21 : వ్యక్తిని గొడ్డలితో దాడి చేసి హత్య చేసిన కేసులో నిందితుడికి పదేండ్ల జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధిస్తూ తీర్పును మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెల్లడించారు. పూర్తి వివరాలు ఇలా.. గద్వాల మండలం పరిధిలోని శెట్టిఆత్మకూర్ గ్రామానికి చెందిన ఆంజనేయులు అదే గ్రామానికి చెందిన సైదమ్మతో కొన్ని సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ముగ్గురు సంతానం కాగా సైదమ్మకు గ్రామానికి చెందిన రాజు అక్రమ సంబంధం ఏర్పడింది. విషయం తెలుసుకున్న సైదమ్మ భర్త ఆంజనేయులు పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టినా మార్పు రాకపోగా మరోసారి వారి వ్యవహారం కొనసాగింది. విషయంలో 08-02-2017 నాడు ఇరువురు ఫోన్‌లో ఘర్షణ పడుతూ రాజు మాట్లాడుకుందాం అంటూ పిలిచి ఆంజనేయులపై విచక్షణ రహితంగా గొడ్డలితో, ఇటుకపెల్లతో దాడిచేశారు. ఘటనా స్థలంలో కుప్పకూలిన ఆంజనేయులును వారి కుటుంబ సభ్యులు దవాఖాకుతరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తల్లి అయ్యమ్మ ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు 09-02-2017 చేసి విచారణ చేసి ఆంజనేయులు మృతికి కారకుడైన నిందితుడు రాజును అప్పటి గద్వాల రూరల్ ఎస్సై అంజద్ అలీ అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించాడు. పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ క్రమంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుషా ఇరువర్గాల వాదన అనంతరం నిందితుడి రాజుకు శిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించారు. నిందితుడికి శిక్ష పడేందుకు కృషి చేసిన డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ శ్రీనివాస్, గద్వాల రూరల్ ఎస్సై ఆనంద్, సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్సై అంజాద్‌అలీ, ఏఎస్సై శేషిరెడ్డి, కోర్టు పీపీ ఆనంద్, వినోదచారి, కోర్టు లైసన్ అధికారి రషీద్, కోర్టు సిబ్బంది రవి, సురేష్‌లను ఎస్పీ రితి రాజ్, అదనపు ఎస్పీ రవి అభినందించారు.

## కోడిపందేల స్థావరంపై దాడి: కేసు నమోదు

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 21 : కోడిపందేల స్థావరంపై దాడిచేసి కేసు నమోదు చేసిన ఘటన కోదండాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై కృష్ణదేవ కథనం మేరకు ఇటిక్యాల మండలం రావులచెర్వు గ్రామానికి చెందిన మహబూబ్‌బాషా తన స్నేహితులతో కలిసి బోరవెల్లిలో కోడిపందేలు నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు స్థావరంపై దాడులు చేసి ఒక పుంజు, కత్తి, రూ.వెయ్యి నగదు స్వాధీనం చేసుకొని మహబూబ్‌బాషాపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

## అక్రమంగా మద్యం తరలిస్తే కఠిన చర్యలు

- రూట్ వాచ్‌లో 60 లీటర్ల మద్యం పట్టివేత

గద్వాల అర్బన్, నవంబర్ 21 : అక్రమంగా మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆబ్కారీశాఖ సర్కిల్ సీఐ గోపాల్ పేర్కొన్నారు. మంగళవారం ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సభ్యులు వివిధ ప్రాంతాల్లో రూట్‌వాచ్ నిర్వహించారు. మల్దకల్ ప్రాంతంలో శ్రీనివాస్‌రెడ్డి కారులో మద్యం సీసాలు, అలాగే ధరూర్ మండలం పరిధిలోని చింతరేవుల సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు 4 కాటన్ల మద్యం సీసాలు తరలిస్తున్న క్రమంలో వారిని పట్టుకొని మద్యం (60లీటర్ల) సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారి వాహనాలను సీజ్ చేశామని, సీజ్ చేసిన మద్యంవిలువ దాదాపు రూ.70వేల పైగా ఉంటుందన్నారు. అలాగే ఎస్సై కృష్ణ తన బృందం జిల్లా కేంద్రంలో మార్కెట్‌యార్డు సమీపంలో ఒక మహిళ కర్ణాటక మద్యం సరఫరా చేస్తున్నట్లు సమాచారం అందడంతో తనిఖీ నిర్వహించి 96 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బానోత్ పటేల్, గణపతిరెడ్డి, ఎస్సై కృష్ణ,రాజేందర్ తదితరులు ఉన్నారు.

**మద్యం పట్టివేత.. కేసు నమోదు.**

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 21 : అక్రమంగా బెల్ట్‌షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదైన ఘటన కోదండాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై కృష్ణదేవ కథనం మేరకు.. ధర్మవరం గ్రామానికి చెందిన బోయవెంకటన్న మంగళవారం మద్యం గ్రామంల్లో విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వెంకటన్నపై కేసునమోదు చేసి వారి వద్ద 4 లీటర్ల మద్యం, రూ.2,300 నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

**మద్యం పట్టివేత .. బైక్ సీజ్**

మానవపాడు, నవంబర్ 21 : మద్యం తరలిస్తున్న బైక్ సీజ్ చేసినట్లు ఎస్సై రాము తెలిపారు. మంగళవారం కర్నూల్ జిల్లా కల్లూరుకు చెందిన మల్లికార్జున్ మండల కేంద్రంలోని వైన్‌షాపులో 18.5 లీటర్ల మద్యాన్ని ద్విచక్ర వాహనంలో తరలిస్తుండగా తనిఖీలో పట్టుకున్నట్లు ఎస్సై రాము తెలిపారు. వాహనం మద్యం విలువ సుమారు రూ.45వేలు ఉంటుందని బైక్ సీజ్ చేసి మల్లికార్జున్‌పై కేసును మోదు చేసినట్లు ఎస్సై రాము తెలిపారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

గద్వాల అర్బన్, నవంబర్ 21 : జిల్లా కేంద్రంలోని నదీఅగ్రహారం సమీపంలో ఉన్న 132/33 కెవి సబ్‌స్టేషన్ నుంచి ధరూర్ మండలం మార్లబీడు 33 కెవి ఫీడర్ వెళ్లే విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తాకడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం వస్తుందని, దాని మరమ్మత్తులతో బుధవారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ రమేశ్ బాబు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. అల్లపాడు,మార్లబీడు సబ్‌స్టేషన్‌లలో విద్యుత్‌సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని సూచించారు.